మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?

M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com

సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు

ఆదివారం | 13 | సెప్టెంబర్ 2026 | పేజీలు : 08

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వందకు వంద శాతం గెలవాలి

## హోం మంత్రి వంగలపూడి అనిత



**పాయకరావుపేట , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు వందకు వంద శాతం విజయాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. శనివారం నక్కపల్లి మండలంలోని తన నివాసం వద్ద టిడిపి సమన్వయ కమిటీ, క్లస్టర్, యూనిట్ సభ్యులతో హోం మంత్రి సమావేశమయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో మంత్రి అనిత వివిధ అంశాలపై చర్చించి, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. నాయకులందరూ పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలవాలని, వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజలతో మమేకమై పార్టీకి మరింత బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని అనిత తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. నేను, నా కుటుంబం పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సీనియర్ నాయకులు తమ అనుభవాలను తెలిపారు.



2వ పేజీలో

# ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం

## జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు

### పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయ ప్రసాద్‌తో

**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయ ప్రసాద్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు మాట్లాడుతూ... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి వరకు పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం

# బంగారుమెట్ట శివారులో పేకాట స్థావరంపై దాడి

**- ఐదుగురు అరెస్ట్, రూ.9,060 స్వాధీనం**
**- కొత్తకోట సీఐ కోటేశ్వరరావు పర్యవేక్షణలో బుచ్చయ్యపేట పోలీసుల దాడి**



**బుచ్చయ్యపేట , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. కోటేశ్వరరావు పర్యవేక్షణలో బుచ్చయ్యపేట పోలీసులు పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడి నిర్వహించారు. శనివారం సాయంత్రం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుచ్చయ్యపేట ఎస్సై పి. మనోజ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్ట గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. బహిరంగ ప్రదేశంలో డబ్బులు పందెంగా కాసి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.9,060 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్‌కు తరలించి గేమింగ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలో జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం

**ఒకటి తరువాయి** పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత వెన్నుపోటు పార్టీ పాలన, ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, ఉపాధి సమస్యలు, వ్యవసాయ ఇబ్బందులు, నిత్యావసర ధరల పెరుగుదలతో పాటు విశాఖలో కనీస తాగునీటి కోసం కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. పార్టీ చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ఎల్లో మీడియా తప్పుడు కథనాలతో వక్రీకరిస్తోందని, జగన్ పై, సమన్వయకర్తలపై, జిల్లా అధ్యక్షులపై వ్యక్తిగత బురదజల్లడం పరిపాటిగా మారిందని, అయినా పార్టీ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గత ఆరు నెలలుగా పకడ్బందీగా చేపట్టామని, గుర్తింపు కార్డులు, ఓటీపీ వెరిఫికేషన్ వంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. మళ్ల విజయ ప్రసాద్ పై కొన్ని పత్రికలు, టీవీ ఛానళ్లలో వ్యక్తిగత విషయాలను భూతద్దంలో చూపిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆయనకు పార్టీ అధ్యక్షులు జగన్‌తో పాటు పార్టీ పెద్దలందరి మద్దతు ఉందని, పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ప్రకటించారు. రేపు పశ్చిమ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని, ఇప్పటికే రాష్ట్ర, జిల్లా స్థాయి సమావేశాలు జరిగాయని, ఈ సమావేశాల లక్ష్యం మూడు - ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేయడం, సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం అని వివరించారు. మళ్ల విజయ ప్రసాద్ మాట్లాడుతూ... గత 20 ఏళ్లుగా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నానని, 2009లో దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చానని, పార్టీలకు అతీతంగా ప్రజల మన్ననలు పొందేలా పనిచేశానని, 2014-19లో ప్రతిపక్షంలో ఉన్నా, కరోనా సమయంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నానని తెలిపారు. తన వ్యాపార సంస్థ వెల్ఫేర్ గురించి 30 ఏళ్లుగా కష్టపడి అభివృద్ధి చేశానని, అనేక మందికి ఉపాధి కల్పించామని, అధికారులు సమాచారం కోరినప్పుడు అందించామని, అయితే కొన్ని మీడియా సంస్థల్లో వచ్చిన వార్తలు తనను, తన కుటుంబాన్ని తీవ్ర మనస్తాపానికి గురిచేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన వ్యవస్థలపై పూర్తి నమ్మకం ఉందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని పేర్కొన్నారు. రేపు ఉదయం 10:30 గంటలకు సాయిబాబా కళ్యాణ మండపంలో పశ్చిమ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని, శాసనమండలి ప్రతిపక్ష సభ్యులు, మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు, జిల్లా అధ్యక్షులు, పరిశీలకులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిని అన్ని వైద్య సేవలకు కేంద్రంగా తీర్చిదిద్దుతాం



**అనకాపల్లి , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ ఆసుపత్రిని అన్ని రకాల వైద్య సేవలు అందించే స్థాయికి అభివృద్ధి చేసి, ప్రజలు అత్యవసర వైద్యం కోసం విశాఖపట్నం లేదా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చేయడమే తమ లక్ష్యమని మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణలి ఎంపీ సీఎం రమేష్ తెలిపారు.అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన క్లిష్టతర వ్యాధుల సంరక్షణ విభాగం ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగిందిలి.ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ జేపీ నడ్డా గారు, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లి విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు రామకృష్ణ ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు . అనంతరం వారు మాట్లాడారు అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు విశాఖకు తరలించే అవసరం లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఇప్పటికే మధునాతనమైన వైద్య పదే పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు త్వరలోనే ఎంఆర్ఐ స్కానింగ్ కూడా అందుబాటులోకి వస్తుందన్నారు మాజీ శాసనసభ్యులు, పీలా గోవింద సత్యనారాయణ మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీష్ గవహౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు , వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ , జిల్లా డిప్యూటీ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, ఐఏఎస్ అతిథులుగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ మాట్లాడుతూలి, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో మంజూరైన క్రిటికల్ కేర్ సెంటర్లలో అనకాపల్లి కేంద్రాన్ని ప్రత్యేకంగా మొదటి విడతలోకి తీసుకురావడానికి కృషి చేసినట్లు తెలిపారు. అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ సుమారు రూ.22.09 కోట్లతో క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటు కాగా, మరో రూ.7.50 కోట్ల విలువైన వైద్య పరికరాలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు.భవిష్యత్తులో 20 బెడ్లు కిడ్నీ డయాలసిస్ సేవల విస్తరణ...డాక్టర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది రేడియాలజీ, పాథాలజీ విభాగాల్లో తప్ప అన్ని విభాగాల్లో డాక్టర్లు అందుబాటులోలి వస్తుందన్నారు.

# మట్టి వినాయకుల పంపిణీ




**అనకాపల్లి , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** 14 జరిగే వినాయక చవితి పర్వదినం సందర్భంగా దాడి వీర నాయుడు కళాశాల...డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జూనియర్ కళాశాల. మెయిన్ రోడ్ సైట్.. గవరపాలెం శ్రీశ్రీశ్రీ పెదరామ స్వామి దేవస్థానం వద్ద.. మట్టి వినాయకుల పంపిణీ జరిగింది దాడి విద్యాసంస్థల చైర్మన్ దాడి రత్నాకర్ చేతుల మీదుగా సుమారు 10,000 మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రధమ ఆరాధ్యుడు మహా గణపతిని ప్రజలందరూ మట్టి వినాయకుల విగ్రహాలనే పూజించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో చేసిన భారీ వినాయకుల కన్నా మట్టితో చేసిన చిన్న వినాయకులని పూజించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో చేసిన విగ్రహాలు నీటిలో, భూమిలో కలవడానికి చాలా సమయం పడుతుందని వాటి వ్యర్థాలు నదులలో ఉండే జీవులకు హాని కలిగిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు డీవీఎన్ కళాశాల ప్రిన్సిపల్ కోరుబిల్లి రమేష్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కళాశాల ప్రిన్సిపల్ కోరిపల్లి అప్పలనాయుడు, సిలపరిశెట్టి బాబి, వామల కాశి, మొల్ల రమణబాబు, , పరదేశి నాయుడు, ఆడారి రవికుమార్,గాజుల రాంబాబు, బుద్ధ శేఖర్, దాడి శ్రీను,కాండ్రేగుల శ్రీకాంత్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం



**అనకాపల్లి , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం మళ్ళీ ప్రజలను వంచించడానికి ప్రయత్నిస్తుందని 81 వ వార్డ్ ఇంచార్జ్ రాష్ట్ర గవర కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ,,80 వ వార్డ్ ఇంచార్జ్ కె ఎం నాయుడు విమర్శించారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో కూటమి ప్రభుత్వం పై ద్వజమెత్తారు,,ప్రజలు అన్ని గమనిస్తున్నారని 30 నెలల్లో ఎన్ని కుటుంబాలకు 3 గ్యాస్ సిలిండర్లు ఇచ్చారని ప్రశ్నించారు జగనన్న ప్రభుత్వం లో ఎన్ని పెన్షన్లు ఉన్నాయి రోజు ఎన్ని పెన్షన్లు ఇస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు , మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి కొత్త పెన్షన్లు ఇవ్వడానికి దరఖాస్తు చేసుకోవాలని అంటూ సచివాలయం వెళ్తే అక్కడ సర్వర్ సరిగ్గా పనిచెయ్యడం లేదని అంటున్నారని అన్నగారు ,, సూపర్ 6 అని చెప్పి నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడము లేదని,ఎన్ని రకాలుగా ప్రజలను చంద్ర బాబు ప్రభుత్వం వంచించి ముందుకు వెళ్తుంది అనేది ప్రజలు గమనిస్తున్న కూటమి ప్రభుత్వం కి సిగ్గు లేదు అన్నారు, రానున్న స్థానిక ఎన్నికల ల్లో మాట తప్పని జగనన్న స్ఫూర్తి గా అనకాపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త మలశాల భరత్ ఆద్వర్యంలో ఘనమైన ఫలితాలు సాధించి కూటమి ప్రభుత్వానికి గట్టి గా బుద్ధి చెప్పాలని నాయకులుకు కార్యకర్తలు కు బొడ్డెడ శివ కే ఎం నాయుడు పిలుపును ఇచ్చారు.

# ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్ తరాలకు భద్రత : కొణతాల

**అనకాపల్లి , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** పట్టణం లో నాలుగు రోడ్ జంక్షన్ వద్ద గ్రీన్ క్లబ్‌లి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణలి మాట్లాడుతూ..గత 12 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తున్న గ్రీన్ క్లబ్ సభ్యులకు, ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కొణతాల రామకృష్ణ ఆకాంక్షించారు.పర్యావరణాన్ని పరిరక్షించకపోవడం వల్లే నేడు వాతావరణంలో తీవ్ర మార్పులను చూస్తున్నామని అన్నారు.వర్షాలు సకాలంలో కురవకపోవడం, విపరీతమైన ఎండలు, వర్షాభావ పరిస్థితులతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

# వినాయక చవితి ఏర్పాట్లపై ఎస్సై సత్యనారాయణ కీలక ఆదేశాలు



**దేవరాపల్లి , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి కట్టుదిట్టమైన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలకు అనుమతులు కోరేవారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. ప్రశాంతతకు భంగం కలిగితే సహించేది లేదు" అని స్పష్టం చేశారు.ప్రతి మండపంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, 24 గంటల పాటు రికార్డయ్యేలా చూడాలని ఎస్సై ఆదేశించారు. దీపాలు వెలిగించేటప్పుడు, కరెంట్ లైటింగ్ డెకరేషన్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వైర్లు వేలాడకుండా చూడాలి. ఎటువంటి ఎలక్ట్రికల్ షాక్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నిమజ్జనం రోజున ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేదని తేల్చి చెప్పారు. నిర్దేశించిన సమయంలోనే, పోలీసులు కేటాయించిన మార్గంలోనే నిమజ్జనం పూర్తి చేయాలని ఆదేశించారు. చట్టపరమైన చర్యలు అన్ని ఉత్సవ కమిటీ మెంబర్లను బైండోవర్ చేయడం జరిగిందని ఎస్సై సత్యనారాయణ తెలిపారు.అనుమతి లేని మండపాలు, రోడ్లకు అడ్డంగా ఏర్పాటు చేసే మండపాలపై చర్యలు.రాత్రి 10 గంటల తర్వాత డీజే, లౌడ్ స్పీకర్ల వినియోగంపై నిషేధం.మట్టి గణపతులనే వాడాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి.మండపాల వద్ద మహిళల భద్రత, తాగి అల్లరి చేసేవారిపై నిఘా,ఈ విధంగా తగు జాగ్రత్తలు తీసుకుని, పోలీసు శాఖకు సహకరించి వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని మండల ప్రజలందరికీ ఎస్సై సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# వర్షాలు లేక వరి నాట్లు ఇక్కట్లు



**లావేరు , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** తుఫాను ప్రభావంతో వర్షాలు పడతాయని రైతులు వరి నాట్లు వేయటానికి దమ్ములు పడుతున్నారు కానీ దురదృష్టం చిన్న చిన్న జల్లులు పడడంతో దమ్ము మధ్యలో ఆగిపోవడంతో రైతులు ఆందోళనకుగురయ్యారూ తోటపల్లి కాలువలు మధ్యలో ఆగిపోవడంతో రైతులకు నీరు అందడం లేదు గత ఏడాది ఈ సమయానికి వరి చేను చేతికి అందినట్లుగా పచ్చగా కనిపించేవి ఇప్పుడు ఆ పరిస్థితి ఏమీ లేదు ఎల్ నిను ప్రభావంతో వర్షాలు పడకపోవడంతో రైతులు మరింత ఆవేద నకులకు గురువుతున్నారు ప్రభుత్వం ఇప్పటికైనా సాగునీరు అందించడానికి దోహదపడాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు

# హోం మంత్రి అనితకు మట్టి గణపతిని అందజేసిన శ్రీ ప్రకాష్ విద్యార్థులు

**పాయకరావుపేట , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు శ్రీ ప్రకాష్ విధ్యార్థులు మట్టి గణపతి ప్రతిమను అందజేశారు. శనివారం హోం మంత్రి క్యాంపు కార్యాలయంలో అనితను కలసిన విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన వినాయకుని విగ్రహాన్ని ఆమెకు అందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించి శ్రీ ప్రకాష్ విద్యార్థులు ప్రజలను జాగృతి చేయడం అభినందనీయమన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షిందాం నినాదంతో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీని హోం మంత్రి స్వాగతించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ప్రతినిధులు



మాట్లాడుతూ... గత ఇరవై ఏళ్లుగా తమ విద్యార్థులు తుని, పాయకరావుపేట జంట నగరాలలోని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, తల్లిదండ్రులకు ఈ విగ్రహాలు ఉచితంగా అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

# ఎంపీ సీఎం రమేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన దేవరాపల్లి తెదేపా నేతలు



**దేవరాపల్లి , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ సీనియర్ నేత సీఎం రమేష్ ను దేవరాపల్లి మండల తెలుగుదేశం పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాయకులు ఎంపీకి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మండలంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, మాడుగుల నియోజకవర్గ అభివృద్ధి, దేవరాపల్లి మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ప్రధానంగా రోడ్లు, తాగునీటి సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్తామని నేతలు తెలిపారు.దీనిపై ఎంపీ సీఎం రమేష్ స్పందిస్తూ.. మండల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, దేవరాపల్లి పూర్వపు మండల పార్టీ అధ్యక్షుడు, ప్రస్తుత రావికమతం మండల పార్టీ పరిశీలకుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాడుగుల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కర్రి సింహాద్రి నాయుడు, వేచలం గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డి మల్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ ఆధ్వర్యంలో పంచాయతీలలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**భీమునిపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** మండలంలోని చిప్పాడ దివిస్ కర్మాగారం ఆధ్వర్యంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త పర్యావరణ చీఫ్ ఇంజనీర్ ఎస్. శంకర్ నాయక్ సుమారు రూ. 1,50,000/- విలువైన 5000 వినాయక మట్టి ప్రతిమలను చిప్పాడ, గుడివాడ, అన్నవరం, నాగమయ్యపాలెం, మూలకుద్దు పంచాయతీ ప్రజలకు మరియు దివిస్ ఉద్యోగులకు ఉచితంగా పంపిణీ చేశారు. తదుపరి వారు మాట్లాడుతూ ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సూచనలతో పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా చేసుకొని దివిస్ సంస్థ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. రసాయనాలతో తయారయ్యే వినాయక ప్రతిమల విగ్రహాల వినియోగం ప్రజలకు మరియు ప్రకృతికి హానికరం కావున అందరూ మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ పి. ముకుందరావు, దివిస్ కంపెనీ డైరెక్టర్ దేవేందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ ఎల్వి రమణ, జనరల్ మేనేజర్లు బాలాజీ ప్రసాద్, ఈ రామకృష్ణ, ఎం రమేష్ బాబు, ఏ నాగార్జున, డిప్యూటీ జనరల్ మేనేజర్ పి జగదీష్, ఏజీఎంలు ఆర్ ప్రసాద్, ఎం విజయ భాస్కర్ , సి ఎస్ ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గొలుగొండలో ఘనంగా బీజేపీ మండల సర్వసభ్య సమావేశం



**గొలుగొండ , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సర్వసభ్య సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షులు గుమ్మడి గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేయడమైంది. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా పోలవరం ఇంచార్జ్ మరియు నర్సీపట్నం అసెంబ్లీ ఎస్ఆర్బి ఇంచార్జ్ అయినటువంటి గాదె శ్రీనివాసరావు, మరియు బీజేపీ జిల్లా కార్యదర్శి పల్లా రమణ యాదవ్ గొలుగొండ మండలం ఇంచార్జ్ త్రినాథ్ , ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. సమావేశంలోని ప్రధానాంశాలు:పార్టీ బలోపేతం: రాబోయే రోజుల్లో మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయడం, బూత్ స్థాయి నుంచి కమిటీలను క్రియాశీలకం చేయడంపై చర్చించారు.ప్రజా సమస్యలపై పోరాటం: మండల పరిధిలోని స్థానిక ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం పార్టీ తరపున చేపట్టాల్సిన కార్యాచరణను వివరించారు.కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు



**పాయకరావుపేట , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** పట్టణంలోని భాష్యం ఇగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు ఉత్సాహంగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. విద్యార్థులు తమ తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మల పట్ల తమకున్న ప్రేమను చాటుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలు వినోదాత్మక ఆటలు, కార్యక్రమాల్లో గ్రాండ్ పేరెంట్స్ కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్, హెచ్ఎం లక్ష్మీ మాట్లాడుతూ... గ్రాండ్ పేరెంట్స్ మన కుటుంబానికి వేర్లు వంటివారనీ, వారి అనుభవం మనకు మార్గదర్శకమని, వారి ఆశీర్వాదం మనకు బలమనీ వారి ప్రేమ, సేవలు, విలువలను గౌరవించేందుకు గ్రాండ్ పేరెంట్స్ డే ఎంతో ప్రత్యేకమైనదనీ తెలిపారు. గ్రాండ్ పేరెంట్స్‌ను సత్కరించి, వారి ఆశీర్వాదాలను విద్యార్థులు పొందారు. ఈ సందర్భంగా ఈస్ట్-1 , ఈస్ట్-4 జోనల్ ఇంచార్జి లు వి గోవిందరాజు, పి వేణు విద్యార్థులు, గ్రాండ్ పేరెంట్స్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# ఓల్డ్ గాజువాక - భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సులను తనిఖీ చేసిన ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

### ప్రతి అరగంటకు బస్సు, జీపీఎస్ ట్రాకింగ్, భోగాపురం జంక్షన్ నుండి షటిల్ సర్వీసులు

**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ):** విశాఖపట్నం ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ బి. అప్పలనాయుడు శనివారం పాత గాజువాక నుండి ఎ.ఎస్.ఆర్ (అల్లూరి సీతారామరాజు) ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ (భోగాపురం)కు తిరిగే ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అరగంటకు ఓల్డ్ గాజువాక నుండి గానీ, ఎయిర్‌పోర్ట్ నుండి గానీ వివిధ రూట్లలో హైవే రూట్‌లో ASR-1 మరియు బీచ్ రోడ్‌లో ASR -2 పేరుతో తిరుగుతున్న బస్సులకు రోజురోజుకూ ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతోందని, మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ 20 ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సులు కూడా రెండు గంటల్లో గమ్యాన్ని చేరుతున్నాయని, సమయపాలన పాటిస్తున్నాయని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ ప్రయాణికుల విజ్ఞప్తి



మేరకు భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి హైవే జంక్షన్ / భోగాపురం జంక్షన్ వరకు రెండు బస్సులు ప్రతి అరగంటకు షటిల్ సర్వీస్‌లను కూడా ప్రవేశపెట్టామన్నారు. ఈ సర్వీసులను వినియోగించుకుని శ్రీకాకుళం, విజయనగరం వెళ్లే ప్రయాణికులు కూడా ప్రయోజనం పొందవచ్చని, భోగాపురం జంక్షన్ నుండి ప్రతి అరగంటకు శ్రీకాకుళం బస్సులు ఉన్నాయని వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ జంక్షన్‌లో టైమింగ్ బోర్డులు, కంట్రోలర్‌ను కూడా ఏర్పాటు చేశామని, బస్సులను క్రమబద్ధీకరించి భోగాపురం జంక్షన్‌లో అన్ని బస్సులు ఆగేలా చర్యలు తీసుకున్నామని ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కడుందో జీపీఎస్ సిస్టం ద్వారా ట్రాకింగ్ చేసుకోవచ్చని, ఏపీఎస్ఆర్టీసీ యాప్‌ను ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని ట్రాకింగ్ ద్వారా ఓల్డ్ గాజువాక నుండి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వరకు బస్సు ఎక్కడ ఉంది, ఏ టైంకి బస్ స్టేజ్‌లో చేరుతుందనే వివరాలు తెలుసుకోవచ్చని, ప్రతి ఒక్కరూ యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

## వాల్తేరు డిపో వద్ద ఆర్టీసీ బస్సు పూర్తిగా దగ్ధం



**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** విశాఖ నగరంలో శనివారం తెల్లవారు జామున ఒక భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. నెల్లూరు నుంచి ప్రయాణికులతో విశాఖ పట్నం చేరుకున్న ఒక ఏపీఎస్ఆర్టీసీ బస్సు వాల్తేరు డిపో సమీపంలో నిలిపి ఉంచగా ఆకస్మాత్తుగా మంటలు అంటుకుని నిమిషాల వ్యవధిలోనే పూర్తిగా దగ్ద మైంది నెల్లూరు నుంచి సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఈ బస్సు విశాఖకు చేరు కుంది అనంతరం వాల్తేరు డిపో వెలుపల బస్సును నిలిపి ఉంచారు అయితే, శనివారం తెల్లవారు జామున ఒక్కసారిగా బస్సు ఇంజిన్ భాగం నుండి దట్టమైన పొగలు, మంటలు వ్యాపిం చాయి. బస్సు ఖాళీగా ఉన్న సమయంలోనే ఈ ప్రమాదం జరగడంతో ఒక పెద్ద ముప్పు తప్పింది నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తానికి విస్తరించి వాహనం పూర్తిగా దగ్ధం అయ్యింది బస్సు తగల బడుతున్న విషయాన్ని గమనించిన స్థానికులు సిబ్బంది వెంటనే పోలీసుల కు,అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ల సహా యంతో మంటలను అదుపు చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు, పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బస్సులో మంటలు చెలరేగడా నికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేదా మరేదైనా సాంకేతిక లోపమా అనే కోణంలో పోలీసులు ఆర్టీసీ సాంకేతిక విభాగం అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం లో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం తో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

### 5 గురు ఎన్ బి డబ్ల్యూ ముద్దాయిలను అరెస్ట్ చేసిన భీమిలి పోలీసులు



**భీమునిపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ లపై భీమిలి సీఐ దివాకర్ యాదవ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు కు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న 5 గురు ముద్దాయి లను ఒకేసారి అరెస్ట్ చేసి వారిని కోర్టులో హాజరుపరిచారు. అరెస్ట్ అయిన తాళ్లవలస గ్రామానికి చెందిన కొంగరాని అప్పలనాయుడు, కొంగరాని సూరిబాబు, బోరపేట కు చెందిన బోర సూరిబాబు, నమ్మివానిపేట కు చెందిన కొయ్య అప్పలరాజు, రేఖవాని పాలెం పంచాయతీ కి చెందిన బుడపాన హేమలత లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలియచేసారు.

# సంపద తోనే ఖర్చు వేయాలి..దాచుకోకూడదు

## ఆర్థిక శాస్త్రం ఇదే చెబుతోంది : సీనియర్ న్యాయవాది ఐఎం అహమ్మద్




**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** సంపద ఖర్చు చెయ్యాలి,దాచుకోకూడదు. మతం, ఆర్థిక శాస్త్రం ఇదే చెప్తుందని సీనియర్ న్యాయవాది ఐ ఎమ్ అహమ్మద్ అన్నారు. కరుణా దినోత్సవం సందర్భంగా అరిలోవలోని విశాఖ మరియా మాక్స్, సెయింట్ ఆన్స్ కాన్వెంట్ ఆధ్వర్యంలో శనివారం "పేదలకు ఆత్మగౌరవాన్ని అందిస్తున్న మహిళలు" అనే ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఐ ఎమ్ అహమ్మద్ మాట్లాడుతు సంపద దాచుకోవడం పాపమని, దయాగుణం, పంచుకునే తత్వం, సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల ద్వారా గుర్తించిన సుమారు 70 అత్యంత పేద కుటుంబాలకు రూ.2 లక్షల విలువైన గృహోపకరణాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. అదేవిదంగా న్యాయవాది ఐ ఎమ్ అహమ్మద్ తన వంతుగా సహాయంగా 10,000/- పది వేల రూపాయలు నగదు అందజేశారు. మహిళా సభ్యులు స్వచ్ఛందంగా రూ.70 వేల నగదు, 5 సీలింగ్ ఫ్యాన్లు, ఒక మంచం, ఒక బీరువా, వంటపాత్రలు విరాళంగా అందించగా, సంస్థ తరఫున మిగిలిన మొత్తాన్ని సమకూర్చి అవసరమైన వస్తువులను కొనుగోలు చేశారు. లబ్ధిదారులకు 17 మంచాలు, 7 బీరువాలు, 12 టేబుల్ ఫ్యాన్లు, 13 సీలింగ్ ఫ్యాన్లు, 8 స్టాండ్ ఫ్యాన్లు, 10 కుక్కర్లు, 5 గ్యాస్ స్టవ్లు,వంటపాత్రలు, 7 గ్రైండర్లు,1 మిక్సీలు, తదితర వస్తువులను అందజేశారు. కనీస గృహావసరాలు కూడా లేని కుటుంబాలకు ఈ సహాయం అందించడం ద్వారా వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే కార్యక్రమం ఉద్దేశమని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. విశాఖ మరియా మాక్స్ సంస్థ గతంలోనూ విద్యార్థులకు విద్యా సహాయం, వృద్ధులకు రేషన్, ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం, అనాథాశ్రమాలు, వికలాంగుల పాఠశాలలు, నిరుపేదలకు అన్నదానం, మహిళలు మరియు ఒంటరి మహిళలకు సహకారం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.

ఇటీవల మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖలోని పలు అనాథాశ్రమాలు, వికలాంగుల పాఠశాలల్లో అన్నదానం నిర్వహించి సుమారు 1,450 మందికి భోజనం అందించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విశాఖపట్నం సెయింట్ ఆన్స్ సొసైటీ ప్రొవిన్షియల్ సుపీరియర్ సిస్టర్ శాండ్వినా, సీనియర్ అడ్వకేట్ ఐ.ఎం. అహ్మద్, పారిష్ ఫాదర్ రాజు తదితరులు పాల్గొన్నారు. సుమారు 500 మంది మహిళలు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. "ఇవ్వడంలోనే మనం పొందుతాం.. పంచుకోవడంలోనే మరింత మానవీయ సమాజాన్ని నిర్మిస్తాం" అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.

### మండపాల నిర్వహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సీఐ



**, సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టూటౌన్ సీఐ బి. అప్పలనాయుడు సూచించారు. స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం మండపాల నిర్వహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుల ను ఉద్దేశించి సీఐ అప్పల నాయుడు మాట్లాడుతూ ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా ప్రభుత్వ పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలని, ఊరేగింపు, నిమజ్జన రూట్ మ్యాప్ ను ముందుగానే పోలీసులకు అందించాలన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. భారీ శబ్దాం డీజేలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళలు, ట్రాన్స్ జెండర్లతో డ్యాన్స్ కార్యక్రమాలు నిషేధమ న్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

# విశాఖ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జాతీయ లోక్ అదాలత్ - 11,004 కేసులు పరిష్కారం

### రూ.66 కోట్ల పరిహారం

### పంపిణీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహణ

**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాను సారం, గౌరవ జె. శ్రీనివాస్, చైర్మన్-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విశాఖపట్నం వారి సూచన మేరకు ఈరోజు సెప్టెంబర్ 12, 2026 న విశాఖపట్నం జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ను ఘనంగా నిర్వహించారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 55 లోక్ అదాలత్ బెంచ్లు ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో విశాఖపట్నం జిల్లా హెడ్ క్వార్టర్స్లో 31 బెంచ్లు, 10 మండల చట్టపరమైన కమిటీ పరిధిలో 24 బెంచ్లు సేవలు అందించాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న క్రిమినల్, సివిల్, ఎం.వి.ఓ.పి (వీఎూా), బ్యాంక్ రికవరీ మరియు ప్రీ-లిటిగేషన్ కేసులను ఇరువురి సమ్మతితో పెద్ద ఎత్తున పరిష్కరించారు.

**పరిష్కరించబడిన కేసుల వివరాలు:**

మొత్తం పరిష్కరించబడిన కేసులు: 11,004.. మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార (MVOP) కేసులు: 190 – Amount: రూ.66,00,00,000 కోట్లు.. విశాఖపట్నం XII అదనపు జిల్లా న్యాయమూర్తి కె. రత్నకుమార్ గారి బెంచ్ నందు పరిష్కారమైన ఒక ఎం.వి.ఓ.పి కేసుకు సంబంధించి, ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి జె. శ్రీనివాస్ సంబంధిత చెక్కును బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ... లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల ఉభయ పక్షాలకు సమయం, డబ్బు ఆదా అవుతాయని, న్యాయస్థానాల్లో త్వరితమైన న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి పూర్తి సహకారం అందించిన న్యాయమూర్తులకు, ప్యానెల్ న్యాయవాదులకు, బార్ అసోసియేషన్ న్యాయవాదులకు, జీవీఎంసీ అధికారులకు, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, ప్యానెల్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, జీవీఎంసీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు

**ఎంవీపీ కాలనీ కార్యాలయంలో ఘన సన్మానం - 179 మంది ఎంపిక పారదర్శకంగా జరిగింది: ఎమ్మెల్సీ**

**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం, విజయనగరం జిల్లాల నుంచి 'రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ' అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను ప్రభుత్వ విప్, పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావులి ఎంవీపీ కాలనీలోని తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.

**సత్కారం పొందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు:**

ఎం.వి.ఎస్.ఎస్.ఎన్. రాజ్ కుమార్ -- భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు, జడ్పీ హైస్కూల్, నడుపూరు (విశాఖ).. ఎన్.ఎస్.వి.ఎస్.ఎస్. పూర్ణచందర్ రావు -- ఎస్జీటీ, గోపాలపట్నం (విశాఖ).. పి.వి. సాయికుమారి -- గణిత ఉపాధ్యాయిని, జడ్పీ హైస్కూల్, బోయపాలెం (విశాఖ).. పి. నిర్మలా భారతిలి -- జీవశాస్త్ర ఉపాధ్యాయిని, సేక్రేడ్ హార్ట్ ఎయిడెడ్ హైస్కూల్ (విశాఖ).. గోగాడ సన్యాసినాయుడు -- జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, జడ్పీ హైస్కూల్, గుంపాం (విజయనగరం) . ఈ సందర్భంగా చిరంజీవి రావు గారు మాట్లాడుతూ, ఈ ఏడాది 179 మంది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు



నైతిక విలువలతో కూడిన విద్యను, జీవన నైపుణ్యాలను అందిస్తూ సమాజంలో ఉపాధ్యాయ గౌరవాన్ని మరింత పెంచాలని పిలుపునిచ్చారు.

అలాగే, నూతన డీఎస్సీ ద్వారా విధుల్లో చేరే ఉపాధ్యాయులకు వీరంతా మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం, మరో 20 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను కూడా ఆయన ఘనంగా సత్కరించారు.

### భరతనాట్య విదుషీమణి డా.వసుంధరా దొరస్వామికి

# 'పద్మభూషణ్ గురు డా.సరోజా వైద్యనాథన్ ఎక్సలెన్స్ అవార్డు 2026'

## విశాఖలో సెప్టెంబర్ 26,27న 'వైశాఖి నృత్యోత్సవ్'లో ప్రదానం - నటరాజ్ అకాడమీ ప్రకటన





**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన భరతనాట్య విదుషీమణి, నృత్య దర్శకురాలు మరియు పరిశోధకురాలు డాక్టర్ వసుంధరా దొరస్వామికి 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక 'పద్మభూషణ్ గురు డాక్టర్ సరోజా వైద్యనాథన్ ఎక్సలెన్స్ అవార్డు'లిను అందజేస్తున్నట్లు నటరాజ్ మ్యూజిక్ ఒ డాన్స్ అకాడమీ (చీవీణూ) గర్వంగా ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో 2026 సెప్టెంబర్ 26 మరియు 27 తేదీల్లో జరగనున్న అకాడమీ వార్షిక ప్రధాన ఉత్సవం 'వైశాఖి నృత్యోత్సవ్' భారతీయ నృత్యోత్సవంలో ఈ అవార్డును అధికారికంగా బహుకరించనున్నారు. బి.ఆర్. విక్రమ్ కుమార్ (విక్రమ్ గౌడ్ బత్తిన) చేత 2000 సంవత్సరంలో స్థాపించబడిన నటరాజ్ మ్యూజిక్ ఒ డాన్స్ అకాడమీ, ISO 9001-2015 ప్రమాణాలు కలిగిన సంస్థ మరియు యునెస్కో (UNESCO) ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ లో అధికారిక పూర్వ సభ్యత్వం కలిగి ఉంది. మైసూరుకు చెందిన డాక్టర్ వసుంధరా దొరస్వామి, ఏడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ నృత్య ప్రయాణంతో శాస్త్రీయ నృత్య రంగంలో ధ్రువతారగా వెలుగుతున్నారు. అష్టాంగ విన్యాస యోగాను భరతనాట్యంతో అనుసంధానించడంలో ఆద్యురాలైన ఈమె, శ్రీ పట్టాభి జోయిస్ వద్ద కఠోర శిక్షణ పొంది ఈ రెండింటి సంబంధంపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. ఈమె రూపొందించిన 'పాంచాలి', 'గంగా లహరి', 'సామ వేద' వంటి సోలో నృత్య రూపకాలు విశేష ప్రజాదరణ పొందాయి. ఈమె కళా ప్రయాణం సంగీత నాటక అకాడమీ అవార్డు, శంతల అవార్డు మరియు అమెరికాలోని లూయిస్‌విల్లే (కెంటుకీ) గౌరవ పౌరసత్వం వంటి అనేక పురస్కారాలతో అలంకరించబడింది. పారిస్‌లో జరిగిన యునెస్కో ప్రపంచ శాంతి సదస్సులో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. యూనివర్సిటీ ఆఫ్ అలబామాలో విజిటింగ్ గెస్ట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సెప్టెంబరులో విశాఖపట్నంలో జరగబోయే వేడుకల్లో పాల్గొని డాక్టర్ వసుంధరా దొరస్వామి సేవలను గౌరవించాల్సిందిగా కళాభిమానులను అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు రంగ విక్రమ్ కుమార్ బత్తిన ఆహ్వానించారు.

# కేజీహెచ్‌లో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం సంతోషకరం - ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

## రూ.23 కోట్ల వ్యయంతో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు



**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో 10 క్రిటికల్ కేర్ బ్లాకులను ఏర్పాటు చేయడంలో భాగంగా విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించడం సంతోషకరమని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. సుమారు రూ.23 కోట్ల వ్యయంతో నిర్మాణం, అత్యాధునిక వైద్య పరికరాలతో ఈ క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. కేజీహెచ్‌కు విశాఖతో పాటు పరిసర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రోగులు వస్తుంటారని, ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్, హెచ్ఓడీలు, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని కోరుతూ, అవసరమైన అదనపు సిబ్బంది నియామకంపై మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు



# కృష్ణాష్టమి సందర్భంగా తాకాసి వీధిలో అన్న సమారాధన

**అనకాపల్లి , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** పట్టణ పరిధిలో ఉన్న తాకశి వీధుల్లో శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో కృష్ణష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి ఉత్సవాలులో భాగంగా శ్రీకృష్ణ యువజన సంఘంనుండి కారుకొండి కన్నబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా.వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, 84వ వార్డ్ అధ్యక్షులు కోరుకొండ రాఘవ, 82వ వార్డ్ అధ్యక్షులు అల్లు త్రినాధ్, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అన్న సమారాధన సమారాధాన్ని ప్రారంభించారు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన హోం మంత్రి అనిత




**నక్కపల్లి , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలోని తన నివాసం వద్ద విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి ఆమె స్వయంగా మట్టి వినాయకులను అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి హోం మంత్రి అనిత వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. ప్రకృతికి ఎలాంటి హాని కలగకుండా పర్యావరణహిత పద్ధతుల్లో వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని హోం మంత్రి అనిత సూచించారు. భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు.

## అరకు వ్యాలీ ఏరియా ఆసుపత్రిలో

# రూ. 1.25 కోట్లతో సమగ్ర పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీ ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ




**ఏఎస్ఆర్ జిల్లా పాడేరు / అరకు వ్యాలీ , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీలోని ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీ' ప్రారంబించిన జిల్లా జాయింట్ కలెక్టర్,విజయనగరం జోన్ ఏపిఎస్ఆర్టిసి చైర్మన్ దొన్ను దొర. అరకు వ్యాలీ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన 'పీఎం-అభిమ్' (PM-ABHIM) కింద దాదాపు రూ. 1.25 కోట్ల అంచనా వ్యయంతో ఈ ల్యాబ్‌ను నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమగ్ర పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీ అందుబాటులోకి రావడం ద్వారా అరకు, పరిసర గిరిజన ప్రాంత ప్రజలకు మరింత నాణ్యమైన, ఆధునిక వైద్య పరీక్షల సేవలు వేగవంతంగా అందుతాయని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు ఆర్టీసీ చైర్మన్ దున్నదర, అరకు జనసేన పార్టీ ఇన్చార్జ్ చిరంజీవి, డాక్టర్ ఎల్. రాము డిసిహెచ్ఎస్, డాక్టర్ మెర్సి సరణ్య ఐపిహెచ్ఎల్ లేబ్ ఇంచార్జి, ఇతర డాక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# NH 516 E పెండింగ్ పనులు నిర్దేశించిన గడవలోపు పూర్తిచేయాలి

**- అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతి పై నివేదిక ఇవ్వాలని వీడియో కన్ఫరెన్స్ ద్వారా చూచించారు**
**- జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ**



**ఏ ఎస్ ఆర్ జిల్లా, పాడేరు , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** జాతీయ రహదారి సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ ఈరోజు తన ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. 516, క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులపై నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తో సుదీర్ఘంగా చర్చించారు . అనంతరం ఆర్డీవో, మండల తహశీల్దార్స్, ఇందుకు సంబంధిత శాఖల అధికారులతో చీస 516ఈ ఇంజనీరింగ్ సిబ్బందితో ప్రత్యేక్షంగా పనులు నిర్వహిస్తున్న ఫీల్డ్ స్థాయి అధికారులతో పనుల పురోగతి, సమస్య ల పై అడిగి తెలుసుకున్నారు . ఎన్ హెచ్ పనులను క్షేత్ర స్థాయి పరిశీలించి వివరాలు ఇవ్వాలని ఆర్డీఓ , నేషనల్ హైవేస్ ఇంజనీరింగ్ అధికారులు, అటవీ శాఖ అధికారులు , మండల తహశీల్దార్లు కు సర్వే అధికారులకు పెండింగ్ పనులను జాప్యం చెయ్యకుండా లేకుండా నిర్ణత గడువు లోపు పూర్తయ్యల చూడాలన్నారు. పనుల పురోగతి, ఎన్హెచ్ 516ఈ పెండింగ్ పనులను, బైపాస్ రోడ్డు నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల మధ్య సమన్వయంతో ఫారెస్ట్ క్లియరెన్సులు, భూసేకరణ, ఇతర శాఖలకు సంబంధించిన అంశాలపై ఆర్డీఓ, తహసీల్దార్లు, అటవీ శాఖ అధికారులు పరస్పరం సమన్వయంతో పనులు పూర్తిచేయించాలని చేయించాల ని, సమస్యలు ఉంటే చర్చించి కోఆర్డినేషన్ తో త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలు, రహదారి నిర్మాణంలో ఎక్కడా రాజి లేకుండా నాణ్యతా ప్రమాణాల విషయంలో నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చీస516 ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజా రవాణాకు అత్యంత కీలకమైన ఈ రహదారి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అడ్డంకులను ఎప్పటికప్పుడు తొలగించాలని సంబంధిత అధికారులకు జాయింట్ కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో ఆర్డీవో భుజంగరావు, మండల్ తహశీల్దార్స్, కలెక్టరేట్ డిప్యూటీ తాసిల్దార్ పోల్రాజు, ఎన్ హె 516 ఈ డిప్యూటీ తాసిల్దార్ వై.రామూర్తి, ఏఓ ఆర్టీవో ఆఫీస్ కుమారస్వామి, ఎన్ హెచ్ 516 జేఈ లోకేష్ కుమార్, సందీప్ సింగ్, ఎన్ హె లైసెన్సుడ్ సర్వేయార్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మపాలలో 1200 మట్టి వినాయకుల పంపిణీ చేసిన రామ్ కి



**తుమ్మపాల , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా తుమ్మపాల లోని ఎల్ఐసీ పాలసీదారుల సేవా కేంద్రం ఆధ్వర్యంలో కేంద్రం బాధ్యుడు ముమ్మిన అప్పారావు సారధ్యంలో మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1200 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు .కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమరశెట్టి రాంకీ , ఎల్ఐసీ అనకాపల్లి బ్రాంచ్ మేనేజర్ కే. హరిగోపాల్, ఎల్ఐసీ డవలప్మెంట్ ఆఫీసర్ పి. జగదీశ్వర్ రావు పాల్గొని వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులతో పూజలు చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, వినాయక చవితి పండుగను సాంప్రదాయబద్ధంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని కోరారు. మట్టి విగ్రహాల వినియోగం వల్ల నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మట్టి వినాయకులను ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్రం బాధ్యుడు ముమ్మిన అప్పారావు ని వారంతా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చదరం నాగేశ్వరరావు, కర్రి బాబీ, గంగుపం జగదీష్, బంటు రవి, బొడ్డపాటి రామకుమార్, ఆడారి గోవిందరావు, బాలనాగు శ్రీనివాస్, కటారి దుర్గారావు, చేకూరి సుధాకర్ రాజు, వాసిరెడ్డి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) బివి రమణ

**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు 2025--2028 మూడేళ్ల కాలానికి సంబంధించి మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో వీధి వ్యాపారుల కమిటీ సభ్యుల ఎంపిక ప్రక్రియను నిర్వహించనున్నట్లు జీవీఎంసీ పథక సంచాలకులు, నగర సమాజ అభివృద్ధి సంస్థ విభాగం (యు.సి.డి.) బి.వి. రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీధి వ్యాపారుల కమిటీ సభ్యుల ఎంపికకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థుల మధ్య లాటరీ విధానంలో ఎన్నిక నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 2026 సెప్టెంబర్ 16వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో లాటరీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ (జనరల్), ప్రాజెక్టు డైరెక్టర్, యు.సి.డి. మరియు ఎన్నికల అధికారులు సమక్షంలో ఈ లాటరీ ప్రక్రియను నిర్వహించనున్నట్లు అయిన తెలిపారు. వీధి వ్యాపారుల కమిటీ సభ్యుల ఎంపికకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన సూచించారు.

## గౌరీ సంఘంలో ముగిసిన హరికథా కాలక్షేపం...

**అనకాపల్లి , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** శ్రీ గౌరీ పంచాయతన దేవాలయ మండపంలో శ్రావణమాసం నెల రోజులు జరిగిన హరికథ కాలక్షేపం శుక్రవారం రాత్రి తో ముగిసింది. మచిలీపట్నం వాస్తవ్యులు హరికథ భాస్కర, హరికథ విభూషణ్, మడమల రాంబాబు భాగవతార్చే శ్రీమాత్ మహాభారతం అనే అంశంపై హరికథ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, మడమల రాంబాబును, తబలా, వీణ ఆర్టిస్టులను ఆలయ పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు ఆయన తన నైపుణ్యాన్ని ప్రదర్శించి శ్రోతలను ఆకట్టుకున్నారని వారు కొనియాడారు .ఈ కార్యక్రమంలో. శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు కర్రి సన్యాసి నాయు డు, కార్యదర్శి బొడ్డేడ రామసత్య నారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, మళ్ల సూర్య ప్రకాష్ రావు, పాలకవర్గ సభ్యులు.


## బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో


# ఆయుష్ హోమం,తులసీదళ అర్చన

**ఉత్తరా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు**


**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** బురుజుపేట, విశాఖపట్నం నందు కొలువైయున్న కనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రతినెలలో ఉత్తరా నక్షత్రం రోజున నిర్వహించే ఆయుష్ హోమం మరియు ప్రతి శనివారం నిర్వహించే తులసీదళ అర్చన నేడు ఘనంగా నిర్వహించారు. ఈ నెల ఉత్తరా నక్షత్రం సందర్భంగా ఉదయం జరిగిన







ఆయుష్ హోమంలో నలుగురు ఉభయ దాతలు, ప్రతి శనివారం నిర్వహించే తులసీదళ అర్చనలో ఒకరు పాల్గొన్నట్లు ఆలయ పర్యవేక్షకులు తెలి పారు. శనివారం బి.ఎన్.ఎస్. భట్టర్ ఉప ప్రధా న అర్చకులు మరియు దేవస్థానం వేద పండితుల ఆధ్వర్యంలో ఈ సేవలు నిర్వహించడం జరిగింది.



# ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

- విశాఖలో రెండవ రోజు జరిగిన ఐఏటీఓ సదస్సులో మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం
- టూర్ ఆపరేటర్లు, ప్రముఖ హోటల్ గ్రూప్‌లతో మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘ భేటీ..కీలక అంశాలపై చర్చ
- కలిసి పనిచేద్దాం..పర్యాటకులకు మధురానుభూతులను అందిద్దామని టూర్ ఆపరేటర్లకు పిలుపు
- ఆంధ్రప్రదేశ్‌లో 7 స్టార్ హోటళ్ల ఏర్పాటుకు ముందడుగు వేసిన 'లీలా గ్రూప్'
- ఏపీకి 'ఎయిర్‌లైన్స్ నడిపేందుకు వియత్నాం ట్రావెల్ అసోసియేషన్ సానుకూలత
- గోదావరి పుష్కరాలు, దివ్య/శైవ/పంచారామ క్షేత్రాలకు అద్భుతమైన టూర్ ప్యాకేజీలు:మంత్రి కందుల దుర్గేష్



**విశాఖపట్నం , సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** భారతదేశంలో ఉన్న అద్భుతాలన్నీ ఏపీలోనే ఉన్నాయని.. ఈ నేపథ్యంలో ఏపీ ఇచ్చే మధురమైన అనుభూతులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులకు పంచుదామని పర్యాటక ప్రతినిధులకు పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలోని 'నోవోటెల్' వేదికగా జరుగుతున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ 41వ వార్షిక సదస్సు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ పలువురు ప్రముఖ టూర్ ఆపరేటర్లు, హోటల్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర పర్యాటక శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ సుమన్ బిల్లాకు మంత్రి కందుల దుర్గేష్ స్వాగతం పలికారు. అంతకుముందు పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్. రావత్, టూరిజం ఎండీ పట్టాన్ శెట్టి రవి సుభాష్ రాష్ట్రంలో నూతన పర్యాటక విధానం 2024-19 ద్వారా అందిస్తున్న పెట్టుబడి అనుకూల అవకాశాలు, ప్రాధాన్యతలను ఆపరేటర్లకు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..'స్ట్రాంగర్ టుగెదర్' అనే నినాదంతో మేమంతా ముందుకు సాగుతున్నాం. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని శైవ క్షేత్రాలు, దివ్య క్షేత్రాలు, పంచారామాలు, గోదావరి పరివాహక ప్రాంతాలు, సమీప ప్రాశస్త్యం ఉన్న ఆలయాలను అనుసంధానిస్తూ అద్భుతమైన ఆధ్యాత్మిక టూర్ ప్యాకేజీలను సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. టూర్ ఆపరేటర్లు, విమానయాన సంస్థలు, హోటల్ యాజమాన్యాలు పర్యాటక శాఖతో చేతులు కలిపి సరికొత్త, ఆకర్షణీయమైన టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే పర్యాటకులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించేలా మరిన్ని పర్యాటక ప్యాకేజీలను రూపొందించి గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### ఏపీలో 7 స్టార్ హోటళ్లు ఏర్పాటుకు 'లీలా గ్రూప్' ఆసక్తి

సదస్సులో భాగంగా 'లీలా గ్రూప్' ప్రతినిధులు మంత్రి కందుల దుర్గేష్‌తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రపంచస్థాయి 7 స్టార్ హోటళ్లను నెలకొల్పేందుకు లీలా గ్రూప్ యాజమాన్యం తమ సంసిద్ధతను వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పర్యాటక రంగాభివృద్ధికి టూర్ ఆపరేటర్లు, ఆతిథ్య రంగా ప్రతినిధుల సహకారం అత్యంత కీలకమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

### వియత్నాం నుంచి నేరుగా ఏపీకి విమాన సర్వీసులు నడిపేందుకు సుముఖత

వియత్నాం ట్రావెల్ అసోసియేషన్ ఆపరేటర్లతో మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇన్-బౌండ్ టూరిజాన్ని ప్రోత్సహించడంలో భాగంగా వియత్నాం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు సన్ పొకాకో ఎయిర్‌లైన్స్ సర్వీసులు నడిపేందుకు వారు సానుకూలత వ్యక్తం చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చర్చించి ఈ అంశంపై త్వరలోనే ముందడుగు వేస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లి'ఓపెన్ స్కై ఎయిర్‌పోర్ట్' గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామని, రాష్ట్ర పర్యాటకాన్ని లి'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో వేగంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

### ఆధ్యాత్మిక, గిరిజన పర్యాటకానికి ప్రత్యేక ప్యాకేజీలు:

హాలిడే వరల్డ్ ప్రతినిధులతో జరిగిన భేటీలో వారు 'ట్రైబల్ సర్కిల్' ప్యాకేజీలను మంత్రికి వివరించారు. గిరిజన




సంస్కృతి, జీవన విధానం ప్రతిబింబించేలా ప్రత్యేక పర్యాటక సర్క్యూట్లను రూపొందించాలని మంత్రి సూచించారు.

### పర్యాటక, ఆతిథ్య రంగ దిగ్గజాలతో సుదీర్ఘ చర్చలు:

ఈ సందర్భంగా జి.ఆర్.టి హోటల్స్, ది పార్క్, ఐటీసీ , తాజ్ గ్రూప్, రాడిసన్ బ్లూ, నోవోటెల్, లేక్ ప్యాలెస్, లెమన్ ట్రీ, బెస్ట్ వెస్ట్రన్ ప్లస్, ఫార్చ్యూన్, జింజర్, రాయల్ పోర్ట్, గాదిరాజు ప్యాలెస్, డాల్ఫిన్, గ్రీన్ పార్క్ తదితర హోటల్ గ్రూప్‌ల ప్రతినిధులతో పాటు ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రతినిధులతో మంత్రి దుర్గేష్ సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు , పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు, అనుసంధానం కోసం ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయి సహకారం, రాయితీలు అందిస్తామని హామీ ఇచ్చారు. పర్యాటక రంగ వృద్ధి వేగవంతం, ఏఐ సాంకేతికత ఆధారిత టూర్ ఆపరేటింగ్, విధాన నిర్ణయాలు , సందర్శకుల నిర్వహణ ద్వారా సుస్థిర పర్యాటకం సాధించడం తదితర అంశాలపై విస్తృతస్థాయి చర్చలు జరిగాయి. కేంద్ర పర్యాటక శాఖ అదనపు కార్యదర్శి సుమన్ బిల్లా,ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి అమృత్ అభిజాత్, ఏపీ పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ ఎస్ఎస్ రావత్, పర్యాటక రంగ నిపుణులు నకుల్ ఆనంద్ లు, ఐఏటీవో ప్రెసిడెంట్ రవి గోసైన్, ఎక్స్ ప్లర్జర్ సీఈవో జితిన్ భాటియా, అసెగో సీఈవో దేవ్ కర్వాత్, ఏఐ ట్రాన్స్ ఫర్మేషన్ కోచ్ రాకీ జగతియాని, మైపార్ట్ నర్, ట్రిప్ మనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అభిషేక్ లోగానీ, ట్రావ్ క్లాన్ కో ఫౌండర్ చిరాక్ అగర్వాల్, మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు అడిషనల్ ఎండీ అభయ్ అరవింద్ బెడేకర్, ఎయిర్ ఇండియా హెడ్ ఆఫ్ సేల్స్ మనీష్ పురి, అబెర్ క్రోంబీ, కెంట్ ఎండీ విక్రమ్ మాధోక్ , లీలా ప్యాలెస్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ వైస్ ప్రెసిడెంట్ సేల్స్ మేఘా అజ్‌గాంకర్, ఫార్ హోరిజన్ టూర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సంజయ్ బసు,ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ ఎకో టూరిజం డైరెక్టర్ పుష్ప కుమార్, మడ్డీ బూట్స్ వెకేషన్స్ ఇండియా ఎల్ఎల్‌పి ప్రదీప్ మూర్తి , కురుక్షేత్ర యూనివర్సిటీ ప్రతినిధురాలు మంజుల చౌదరి,జీఆర్‌టీ హోటల్స్ ఁ రిసార్ట్స్ సీఈవో విక్రమ్ కోటా , వైల్డ్‌లైఫ్ కన్జర్వేషన్ ట్రస్ట్ సీఈవో డాక్టర్ అనీష్ అందేరియా తదితరులు పాల్గొని సుదీర్ఘంగా చర్చించారు. మోడరేటర్ లుగా ఆసియా ఎడిటర్ - స్క్రిఫ్ట్ పెడెన్ డోమా భూటియా, ఐఏటీఓ సీఓఓ రాహుల్ చక్రవర్తి, టూరిజం ఫ్యూచర్స్ ఏఐ నవీన్ కుందు, ఇండియన్ స్కూల్ ఆఫ్ నేచర్ ఫౌండర్ రామ్ ప్రతాప్ సింగ్ తదితరులు వ్యవహరించారు. ఆ తర్వాత సాయంత్రం మంత్రి కందుల దుర్గేష్ జీఆర్టీ, పార్క్, ఐటిసి,తాజ్, మేఘాలయ హోటల్, అరకు మౌంటెన్ వ్యూ, లెమన్ ట్రీ, బెస్ట్ వెస్టీన్ ప్లస్ తేజ్ వివాన్, మనీ ఎంటర్ప్రైజెస్, మాన్ ట్రిస్ హోటల్, వాన రిసార్ట్స్, ఎస్ వి ఎన్ లేక్ ప్యాలెస్, అతిథి హాలిడేస్, హోటల్ గ్రీన్ పార్క్, రాక్ డెల్ ప్త్రశీవశ్రీ, బెస్ట్ వెస్టీన్ ప్లస్ రామచంద్ర, ఫార్చ్యూన్, జింజర్, ఇకంటి బ్లిస్, షెల్టన్, వెంకీ రెసిడెన్సి, రాయల్ పోర్ట్, గాదిరాజు ప్యాలెస్ కన్వెన్షన్ సెంటర్, డాల్ఫిన్ హోటల్, ఎలిగెంట్, నోవాటెల్, ది పార్క్, టాతస్, రాడిసన్ బ్లూ రిసార్ట్ తదితర హోటల్ ప్రతినిధులతో, ఎయిర్ ఇండియా ఇండిగో ఎయిర్లైన్స్, వీటిజెడ్ ట్రావెల్ లింక్స్ వంటి సంస్థల ప్రతినిధులతో భేటీ అయి సుదీర్ఘంగా చర్చించి వారికి ప్రభుత్వం తరఫున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని వెల్లడించారు. అనంతరం ఛత్తీస్ ఘడ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్,రాజస్థాన్,పంజాబ్, పశ్చిమబంగా, గుజరాత్, ఢిల్లీ పర్యాటక శాఖల ప్రదర్శన లు చేశారు.



